విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేయండి

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పండుగల సీజన్ కావున నగర ప్రజలకు, వ్యాపారస్తులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని ఆదికారులను ఆదే శించారు నగరంలో చాలాకాలంగా పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణం కు నోచుకోక పోవడంతో వ్యాపారస్తులు, వినియోగ దారులు చాలా అసౌ కర్యానికి గురవుతున్నారని వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు విస్తరణ పనులులలో అడ్డంకులు ఆటంకాలు ఏమైనా ఉన్నాయని అధికారులు అడిగి తెలుసుకున్నారు వచ్చేది ధను ర్మాసంతో పాటు క్రిస్మస్ సంక్రాంతి పండుగలు ఉన్నాయని ఇటు వ్యాపారులకు అటు ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదే శించారు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నప్పుడు ప్రజలకు వ్యాపారులకు కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయని వాటికి సహకరించాలని నగర ప్రజలకు మేయర్ విజ్ఞప్తి చేశారు ఎన్నో సంవత్సరాలగా పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులు చేయక పోవడంతో చాలా ఇబ్బందులకు గురి అయ్యామని మీరు మేయర్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నగరంలో రోడ్లు కూడళ్ళ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని స్థానికులు వ్యాపారులు మేయర్ కు అభినందనలు తెలుపు తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సత్య నారాయణ రాజు, ఏసీపీ వినయ ప్రసాద్, కార్య నిర్వాహక ఇంజనీరు సంతోషి,ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సత్య నారా యణ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాషా పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన గవరవరం విద్యార్థులు

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని గవరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సెప్టెంబర్ నెలలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన భాషా పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించారు. భాష మీద పట్టు సాధించేందుకు విద్యార్థుల కృషి అభినందనీయమని హెచ్.ఎం. జి.జె.సుందర్ అన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వి.ఎన్.ఎస్.మహాలక్ష్మీ, హిందీ ప్రచారక్ వి.నాగమణి, గ్రామ కార్యదర్శి వైకుంటరావు, స్కూల్ కమిటీ చైర్మన్ చప్పగడ్డి అప్పలనాయుడు తదితరులు వారిని అభినందించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - జిమాడుగుల : ఈనెల రెండవ తేదీ నుండి మావోయిస్టుల వారోత్సవాల జరుగుతున్న నేపథ్యంలో స్థానిక సిఐ ఎస్ రమేష్ ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో మండల కేంద్రంతో పాటు పలుచోట్ల వాహన తనిఖీలను నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని పరిమితికి మించి జీపుల్లో ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించరాదని పలువురు అనుమానితులను విచారించి వదిలిపెట్టారు, గ్రామాలలోలో సారా, గాంజాయ్ లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు

ఓటర్ల నమోదుపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - యస్. రాయవరం : ఎన్నికల కమిషన్ ఆదేశాలకు ఓటు హక్కు నమోదు ప్రత్యేక కార్య క్రమాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బి ఎల్‌వోలు ఓటు నమోదు, తొలగింపు, చిరునామా మార్పు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం ఆదివారం ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రెవిన్యూ అధికారులు ప్రకటించారు ఎస్. రాయవరం, కొరుప్రోలు తదితర గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి బిఎల్‌వోకి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ కుమార్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, డిప్యూటీ తహసిల్దార్ శ్యామ్ పాల్గొన్నారు.

క్రీడలు శరీర ధృఢత్వానికి ఎంతో అవసరం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : క్రీడలు శరీర ధృఢత్వానికి ఎంతో దోహద పడతాయని స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ చెప్పారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఆయన సూచించారు. తద్వారా విద్యార్థి దశ భవిష్యత్తు మార్చుకునే మార్గం ఉంటుందని ఎస్సై సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - మల్కాపురం : స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో బి.ఎ .ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు నిర్వ హించిన క్విజ్ పోటీలు ఆసక్తి కరంగా సాగాయి.క్విజ్ మాస్టర్గా రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి వ్యవహరించారు. స్కోర్ బోర్డును అనసూయా దేవి నిర్వహించారు. క్విజ్ పోటీలో మూడు టీములు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతిని చంద్రకళ టీం పొందగా, ద్వితీయ బహుమతిని నవ్య టీం గెలుచుకుంది. తృతీయ స్థానంలో వనజ టీం నిలిచింది. విజేతలకు భాగ్యలక్ష్మి బహుమతులను అందించి, అభినందించారు. క్విజ్ పోటీల వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మేధస్సు వికసిస్తుందని భాగ్యలక్ష్మి అన్నారు.

ఆంగ్ల అక్షరాల ఫ్యాషన్ షో...

విశాలాంధ్ర - గాజువాక : చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో ఈరోజు అనగా శనివారం నాడు నర్సరీ, యల్‌కెజి, యూకెజి చిన్నారులచే ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ ఫ్యాషన్ షో నిర్వహించారు. చిన్నారులు ఇంగ్లీష్ అక్షరాల రూపంలో దుస్తులు ధరించి, ప్ల కార్డులతో రాంప్ వాక్ చేసి అందరినీ అలరించారు. యూకేజీ చిన్నారులు ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ తో కూడిన రైమ్స్ పాడగా, పాటకు అనుగుణంగా మిగిలిన చిన్నారులు ఎంతో ఉత్సాహంతో చూడముచ్చటగా రాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. పాఠశాల డైరెక్టర్ పాలవలస.భాస్కర రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పూర్వ ప్రాథమిక విద్యార్థులకు చాలా సులువుగా అక్షరాలు నేర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం స్కూల్ ఉపాధ్యాయినిలు శైలజ,హేమలత, సునీత నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు

తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : తెలుగుదేశం ప్రభుత్వంలోని అన్ని వర్గాలకు మేలు జరిగిందని, చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం పరిశీలకుడు రాజమండ్రి నారాయణతో కలసి చింతపల్లి వచ్చిన ఆమె శనివారం నెయ్యిలవీధిలో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ విధానాలతో విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వం రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటు న్నారన్నారు. తెదేపాతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. పథకాల పేరిట ప్రజలను ప్రభుత్వం మోసగిస్తుందన్నారు., తెదేపాతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వైకాపా అరాచక పాలనను అంతమొందించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, దూరి రామకృష్ణ, గొంప అప్పారావు, గొల్లోరి మంగు, పాంగ్రంకి త్రిమూర్తులు, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, గోసరెడ్డి సోమేష్, శెట్టి నాగేశ్వరరావు, సరమండ శ్రీధర్, పాంగి రాము, పంచాయతీ వార్డు సభ్యురాలు ఝాన్సీ రాణి, కోరాబు స్వర్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బీచ్ ఫోటోగ్రాఫర్లకు సామాజిక భద్రత కల్పించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - విశాఖ : స్వయం ఉపాధి పొందుతున్న బీచ్ ఫోటోగ్రాఫర్లు, చిల్లర వర్తకులకు సామాజిక భద్రత కల్పి ంచాలని ఏఐటీ యూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామన మూర్తి డిమాండ్ చేశారు. భీమిలి రోడ్డులోని తొట్లకొండ సమీపంలోని శిలా తోరణం జంక్షన్లో శ్రీ ఎర్నిమాంబ బీచ్ ఫోటోగ్రాఫర్స్, చిల్లర వర్తకులు ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భీమిలి బీచ్ ప్రాంతంలో ఫోటోగ్రాఫర్లు, చిల్లర వర్తకులకు జీవీఎంసీ యూసీడీ విభాగం అధికారులు ఫోటో గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. శిలాతోరణం జంక్షన్ లో మౌలిక సదుపాయాలతో కూడిన హాకర్ జోన్ నిర్మించాలని, బీచ్‌కి వస్తున్న టూరిస్టుల కోసం మరుగుదొడ్లు, కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు చేయాలని, మంచినీరు, విద్యుత్తు సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫోటోగ్రాఫర్లు, చిల్లర వర్తకులకు జాతీయ బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని, 2014 వీధి విక్రయదారుల చట్టాన్ని చిల్లర వర్తకులకు, ఫోటోగ్రాఫర్లకు వర్తింపచేసి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం నాయకులు కార్తీక్, దిలీప్, శ్యామ్ లక్ష్మమ్మ, రాజు, ఎర్రయ్య, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల పైపులైను అనుమతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : కాకినాడ జిల్లాలోని పరిశ్రమల వ్యర్థాలను మండలంలోని వెంకటనగరం గ్రామ సమీపంలో పైపులైను ద్వారా వేయడానికి తీసుకున్న అనుమతులు వెంటనే రద్దు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ అనుమతులు రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం, అనకాపల్లి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే దక్కన్, హెటెరో పరిశ్రమలు, హేచరీలు విడుదల చేస్తున్న వ్యర్థాలు సముద్రంలో కలవడం వలన సముద్రంలో మత్స్య సంపద నాశనం అవు తుందని తెలిపారు. మత్స్యకారులకు ఉపాధి కరువై వలస బాట పడుతున్నారని తెలిపారు. అంతేగాక మత్స్యకారులు పలు రకాలు జబ్బుల పాలవుతున్నారని తెలిపారు. పైపులైను ఏర్పాటు రద్దు చేయాలని లేదంటే పార్టీ తరుపున ఆందోళన చేస్తామని కృష్ణస్వరూప్ హెచ్చరించారు.

ఎన్ఎస్ఆర్ఐటి కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - అనందపురం : మండలంలో శొంఠియాము పరిధి లో నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీ రింగ్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం అనేది ఒక వ్యక్తికి ప్రాణం దానం చేయడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అందరూ తప్పనిసరిగా రక్తదానం చేసి సమాజంలో తమ వంతు పాత్ర పోషిం చాలన్నారు. యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ కళాశాల పరిధిలో 116 యూనిట్స్ రక్తాన్ని స్టూడెంట్స్ స్టాఫ్ డొనేట్ చేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల యజ మాన్యం ఎన్ఎస్-ఎస్ డైరెక్టర్ పి.ఓ హరగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కోచింగ్ తీసుకునే అభ్యర్థులకు బస్ పాసులు ఇవ్వాలి : డివైఎఫ్ఐ నిరసన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : విద్యార్థులు మాదిరిగానే కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకునే వారి కూడా బస్సు పాసు సౌకర్యం కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతకాయల శివాజీ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించి డిఎంకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నలుములల నుండి వందల మంది నిరుద్యోగులు కోచింగ్ తీసుకోవడం కోసం జిల్లా కేంద్రమైన అనకాపల్లి కు వస్తున్నారు కానీ వాళ్ళకు ఎవరికీ బస్ పాస్లు లేకపోవడం వలన నెలకి 2000 పైగా చార్జీల కోసమే ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అనేక పోస్టులకు నోటిఫికేషన్ రావడం లేదు మరొక పక్క ఇచ్చిన నోటిఫికేషన్ కూడా అప్లై చేయడం కోసం అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అదనంగా చార్జీల కోసం రెండు నుండి మూడు వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందనీ. దేశ భవిష్యత్తు అయిన యువకుల పరిస్థితి దారుణంగా మారిందని ఒకవక్క నోటిఫికేషన్ లేకుండా అనేక ఇబ్బందులకు గురవు తున్నారని మరొక పక్కా ఇచ్చిన నోటిఫికేషన్‌కి అధిక ఫీసులు వసూలు చేస్తున్నారని ఇలాంటి సమయంలో కూడా నిరుద్యోగులు కోచింగ్ సెంటర్‌కు వచ్చి కోచింగ్ తీసుకుంటున్నారని వారికి ఈ చార్జీలు అదనమైన భారంగా మారిందని కావున నిరుద్యోగుల భాదను అర్థం చేసుకొని వెంటనే విద్యార్థులు మాదిరిగా కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకున్న అభ్యర్థులకు కూడా బస్సు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జీ.తరుణ్ అభ్యర్థులు వినోద్, రవి, చందు, శంకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజేష్ కుమార్‌కు రితిక ఫౌండేషన్ నంది అవార్డు

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తికి చెందిన వేద పండితులు, ఉత్తరాంధ్ర పురోహిత వ్యవస్థాపకులు రాజేష్ కుమార్ శర్మకు రితిక ఫౌండేషన్ నంది అవార్డును ప్రదానం చేసింది. హైదరాబాద్‌లో రితిక ఫౌండేషన్ నిర్వహించిన నంది అవార్డ్స్ - 2023లో రాజేష్ కుమార్‌కు నంది అవార్డును ఆ సంస్థ అందించి, ఘనంగా సత్కరించింది. దీంతో కలిపి రాజేష్ శర్మ ఈ సంవత్సరం మొత్తం 12 అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ శర్మ మీడియాతో మాట్లాడుతూ ప్రతి పనిలోను పట్టుదల, క్రమబద్ధత, ఇతరులకు సహాయ సహకారాలు అందించడం వంటి సేవాకార్యక్రమాల వల్లనే తనకు అవార్డు దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర సభ్యుల సహాయ సహకారాలు అందించడం వల్లనే తాను ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. ఉత్తరాంధ్ర పురోహిత మిత్రను ప్రారంభించి పురోహితులకు సహాయసహకారాలు అందించడం సహా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే రాజేష్ కుమార్ శర్మను పలు సేవాసంస్థలు అవార్డులతో సత్కరించాయి. రాజేష్ శర్మ మీడియా రంగంలోను తన ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగుతున్నారు.

విశాఖలో ఆర్.ఎస్. బ్రదర్స్ శుభారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం : జగదాంబ సెంటర్లో ఆర్.ఎస్. బ్రదర్స్ తన 14వ షోరూమ్ ను ప్రారంభించింది. పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత పి. సత్యనారాయణ నెలకొల్పారు. విశాఖవాసులు తమ అభిరుచులకు అనుగుణంగా వైవిధ్యభరితంగా, సరికొత్త షాపింగ్ అనుభూతిని ఈ షోరూమ్ లో పొందవచ్చు. ప్రముఖ టాలీవుడ్ నటుడు వరుణ్ తేజ్ సమక్షంలో వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రివర్యులు గుడివాడ అమరనాథ్ , ముఖ్య అతిథిగా విచ్చేశారు. విశాఖ ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ మేయర్ వెంకట కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సినీనటుడు వరుణ్ తేజ్ ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థతో తన అనుబంధాన్ని వివరించారు. ఒక ప్రత్యేకమైన బ్రాండ్గా ఎదిగిన ఆర్.ఎస్ బ్రదర్స్ అభివృద్ధి తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, విశాఖ వాసులు అభిరుచులను ప్రతిబింబించే నాణ్యమైన వైవిధ్యభరితమైన వస్త్రాలు ఈ షోరూమ్లో సరసమైన ధరలలో లభిస్తున్నాయని వివరించారు. ఆర్.ఎస్. బ్రదర్స్ రీటైల్ ఇండియా డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజ మౌళి, టి.ప్రసాదరావు తమ సంస్థ అగ్రశ్రేణి బ్రాండ్గా రెండు తెలుగు రాష్ట్రాలలోనూ గొప్ప కేకార్డు నెలకొ ల్పిందని, భవిష్యత్తులో షోరూమ్‌ల సంఖ్యను విస్తరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తు న్నామని తెలియ జేశారు. జగదాంబ సెంటర్లోని తమ షారూమ్‌లో 4 లక్షల పైచిలుకు వెరైటీలు ఉన్నాయన్నారు. షోరూమ్ విశాఖ మహానగరవాసుల అభిమానాన్ని చూరగొంటుందని డైరెక్టర్ బి.ప్రసాదరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అరుకు నుండి భద్రాచలంకి బస్సు సర్వీస్ ప్రారంభం

విశాలాంధ్ర - అరుకులోయ : పాడేరు ఆర్టీసీ డిపో నుండి అరకు లోయ నుంచి భద్రాచలం ఎక్స్ప్రెస్ సర్వీసు స్థానిక ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ శనివారం నూతనముగా ప్రారంభించారు.మధ్యాహ్నం ఒంటి గంటలకు అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ జెండా ఊపి ,రూబెన్స్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం దృష్టిపెట్టుకొని అరకు నుండి భద్రాచలం వయ్యా చింతూరు మీదుగా నూతన బస్ సర్వీస్ ప్రారంభించడం మంచి శుభ పరిణామం మని ఆయన అన్నారు. ప్రతిరోజూ ప్రజలందరూ ప్రభుత్వ ఆర్టీసీ బస్సు సర్వీసు ఉపయోగించుకొని తమ గమ్యాలను సురక్షితంగా చేరుకోవచ్చునని ఆయన కోరారు. బస్సు సర్వీస్ అరకు టు భద్రాచలం అడగగానే సర్వీస్ ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ కు ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ తెలియజేశారు.బస్ సర్వీస్ సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ జనరల్ మేనేజర్ కు ఆదేశించారు. బస్సు పాడేరులో ఉదయం 11:30 గంటలకు బయలుదేరి అరకు 12:30 గంటలకు చేరి, మరల అరకులో 1.00 గంటలకు బయలుదేరి చింతపల్లి, సీలేరు, డొంకరాయి, చింతూరు, కూనవరం, నెల్లిపాక మీదుగా భద్రాచలం రాత్రి 11.00 గంటలకు చేరుతుంది అన్నారు. మరసటి రోజు ఉదయం 7:30 గంటలకు భద్రాచలంలో బయలుదేరి, పాడేరు 3,45 గంటలకు చేరుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతిరోజు అరకు నుండి భద్రాచలంకు మరియు భద్రాచలం నుండి అరకుకు బస్సు సౌకర్యం కల్పించబడిందనీ ప్రయాణికులు, యాత్రికులు, ఉద్యోగస్తులు ఈ బస్సు సర్వీస్ ని ఉపయోగించు కోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.అరకు నుండి భద్రాచలం చార్జ్ పెద్దలకు రూ.480/- అరకు నుండి భద్రాచలం చార్జ్ పిల్లలకు రూ.240/- పాడేరు నుండి భద్రాచలం చార్జ్ పెద్దలకు రూ.420/- పాడేరు నుండి భద్రాచలం చార్జ్ పిల్లలకు రూ. 210/-గా నిర్ణయం తీసుకున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పాడేరు ఆర్టీసీ అధికారులు, అలాగే వైసిపి రాష్ట్ర యువజన అధ్యక్షుడు శెట్టి వినయ్,వైసిపి అల్లూరి జిల్లా యువజన అధ్యక్షుడు ఎల్బీ కిరణ్,ఎంపీటీసీ భీమరాజు, వైసిపి నాయకులు శెట్టి వెంకట్రావు, గొల్లూరి గోపాల్, బూర్జ సుందర్ రావు, ముఖి సాంబ, తదితరులు పాల్గొన్నారు.

వెటర్న్ స్పోర్ట్స్ ద్రోణాచార్యుడు కోనాడ జయరాం : గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి ప్రాంతానికి తొలితరం వెటర్నరీ స్పోర్ట్స్ ద్రోణాచార్యుడు మన కోనాడ జయరాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. కోనాడ జయరాం (78) శుక్రవారం సాయంత్రం పరమపదించారు. అంత్యక్రియలు మరియు అభిమానుల సందర్శన నిమిత్తం భీమిలిలో గల వారి స్వగృహం నందు పార్థివదేహాన్ని ఉంచడమైనది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, వైసిపీ నాయకులు మైలపల్లి లక్ష్మణరావు జయరాం పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పలు రకాలైన తర్ఫీదులిచ్చి వారి గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని గంటా నూకరాజు అన్నారు. మొదటితరం వెటర్న్ స్పోర్ట్స్ ద్రోణాచార్యుడిగా భీమిలి ప్రజలు పిలుచుకొనే మన కోనాడ జయరాం ఇక మనమధ్య లేరు అనే వార్త నా మనసుని కలసివేసిందని అన్నారు. ఆయన లేనిలోటు మన భీమిలి ప్రజలకు ఊహకు అందని వార్తగానే ఉంటుందని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా వారి పవిత్ర ఆత్మ శాంతించాలని, వారి కుటుంబసభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని గంటా నూకరాజు కోరారు. అంత్యక్రియలు పూర్తి అయినంత వరకు వారితోనే ఉండి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

డ్రైనేజీ సమస్యల సరిష్కరించాలని గ్రామ వాలంటీర్ వినతి

విశాలాంధ్ర - పరవాడ : తమ ఇంటి ముందు నెలకొన్న డ్రైనేజీ సమస్యను సరిష్కరించాలని వెన్నెలపాలెం గ్రామ వాలంటీర్ కూండ్రపు అప్పారావు కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఎంపీడీవో వి.హేమసుందరరావుకు వినతి పత్రం అందజేసారు. ఈ సంధర్భంగా వాలంటీర్ మాట్లా దారు. తమ ఇంటి నుంచి పోయే వాడుక నీటిని పంచాయితీ కాలువలోకి వెళ్లకుండా పక్కింటి వ్యక్తులు కాంక్రీటు గట్టుతో అడ్డుకట్టవేసారని, దీంతో మురుగు నీరు ఇంటి ముందే నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేసారు. ఈ విషయమై పంచాయితీ పాలకవర్గంతో పాటు కార్యధర్శికి విన్నవించుకున్నప్పటికీ కనీసం పట్టించుకోకపోగా తిరిగి తనకే నోటీసులిచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేసారు. ఇంటికి పంచాయితీ ప్లానింగ్ లేనందున తామే ఇంకుడుగుంతలు తవ్వుకోవాలని లేని పక్షంలో పోలీస్ కేసులు పెడతామని తనకు నోటీసు పంపించారని ఆయన వాపోయారు. పంచాయితీ కాలువకు అడ్డుగా గోడకట్టినవారిని వదిలేసి సమస్యను పరిష్కరించమన్నవారికి నోటీసులిచ్చి భయభ్రాంతులకు గురిచేయడం ఎక్కడా చూడలేదన్నారు. గ్రామ వాంటీర్గా సేవలందిస్తున్న తనకే న్యాయం జరగకపోతే మిగతా కుటుంబాలకు ఇంకేమి న్యాయం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేసారు. ఈ సమస్యపై స్పందించి తనకు న్యాయం చేయాలని ఎంపీడీవోను కోరారు.

సింహాద్రినాధుని దర్శించుకున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్

విశాలాంధ్ర- సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారిని అనకా పల్లి జిల్లా కలెక్టర్ పట్టం చెట్టి రవి సుభాష్ ఐఏఎస్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వ హణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి ఆయనకు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత కలెక్టర్ దంపతులు కప్పస్తంభము ఆలింగనము చేసుకున్నారు. తదుపరి స్వామి వారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం పలికారు. కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి చిత్రపతం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఏయు నూతన వీసీకు సవాళ్ల పరీక్ష..!

కష్టతరంగా వర్సిటీ ప్రస్తుత పాలన

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వ విద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా త్వరలో నియామకం కానున్న ఆచార్యునికి అనేక సవాళ్లు స్వాగతం ఇస్తు న్నాయి. ఏయూ ప్రస్తుత పరిస్థితి లో వీసీ పదవి ముళ్ళ కిరీటమే అని వర్సిటీ వర్గాలు వ్యాఖ్యాని స్తున్నాయి. నూతన వీసీగా ఎవరు వచ్చినా గతంలో తరహాలోనే అంతకు ముందు వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన వారు తీసుకొచ్చిన ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లడం, వరిపాలన విధానం లో తనదైన శైలిలో ముందుకు వెళ్లడం సాధారణంగా జరుగు తుండేది. ఈసారి గతం కు భిన్నంగా వర్సిటీ పాలన కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. ఇప్పటివరకు ఏయూ వైస్ ఛాన్సలర్ గా పనిచేసిన ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి విద్యా పరిశోధనకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున నూతన ప్రాజెక్టులకు, చైర్ ప్రొఫెసర్లకు, స్టార్టప్ ప్రోగ్రామ్స్ కు నాంది పలికారు. వర్సిటీ కళాశాలల వారీగా కోర్సుల్లో భారీగా ప్రవేశాలు పెరగడం, దూరవిద్య కేంద్రంలో కూడా ప్రవేశాలు ఘనంగా వృద్ధి చెందడం జరిగాయి. క్రమశిక్షణ పరంగా కూడా వర్సిటీలో కట్టుడి పరిస్థితి నెలకొంది. కొన్ని వర్గాలు ను వర్సిటీకి దూరంగా ఉంచడంతో ఇష్టానుసారం వ్యవహరించడం అనేది లేకుండా క్యాంపస్ లో ప్రశాంత వాతావరణం కనిపించింది. వర్సిటీలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు నిర్వహణ ఇతరత్రా పాలనా పరమైన అంశాలు విషయంలో ఎవరు నూతన వీసీ గా ఎంపికైనప్పటికీ వాటిని కొనసాగించడం పెద్ద కష్టతరం ఏమీ కాదని చెప్పవచ్చు. కానీ ఆహాబ్ పేరుతో యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్, వివిధ పరిశ్రమల నుంచి తీసుకువచ్చిన చైర్ ప్రొఫెసర్లు, పరిశోధనలు పెద్ద ఎత్తున పెరిగేలా ఏర్పాటుచేసిన టీడీఅర్ హబ్, ఎలిమెంట్ తరహా లాబ్ ల నిర్వహణ అంత ఆషామాషీ కాదని సీనియర్ ఆచార్యులు చెబుతున్నారు. ఆయా సంస్థలు, పరిశ్రమలు వారితో సమన్వయం చేసుకోవడం కష్టతరంగా ఉంటుందని అంటున్నారు. ఇక కోర్సులు వారీగా ప్రవేశాలు పెరిగే చర్యలు, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన లాంటివి ప్రాధాన్యత అంశాలుగా నిలుస్తాయి అంటున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే వర్సిటీ ఇటీవల సాధించుకున్న నాక్ ర్యాంకింగ్ మరింత తలనొప్పి కానుంది. ఏయుకి నాక్ డబుల్ ప్లస్ ర్యాంకింగ్ తో పాటు దేశంలోనే అన్ని యూనివర్సిటీల్లో కెల్లా ఉత్తమ స్థానంలో నిలిచి 3.74 సీజీపీఏ సాధించింది. దీంతో ఈ ప్రతిష్ట కొనసాగేలా వర్సిటీలో విద్య పరిశోధనా అంశాలు కొనసాగాలి. లేకుంటే వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. దీంతో పాటు ఏయూలో బ్యాక్ లాగ్ పోస్టుల ఎంపిక, ఆచార్యుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ వెలవడడంతో ప్రొఫెసర్ల నియామకం అత్యంత కీలకం కానున్నాయి. ఇదే క్రమంలో వర్సిటీ స్థలాల పరిరక్షణ కూడా ప్రాధాన్యత సంతరించు కుంది. వర్సిటీ భూములను పెద్ద ఎత్తున ఆక్రమణదారులు చేతుల్లోంచి తిరిగి తీసుకున్న క్రమంలో వారంతా అదును కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏయూ నూతన వీసీ వరిపాలన కత్తి మీద సాములా మారుతుంది అని చెప్పడంలో సందేహం లేదు. మరి ఏయూ నూతన వీసీ ఎవరు..? ఆయన పరిపాలన సామర్థ్యం తో ఈ సవాళ్లను అధిగమించి, ఎలా ముందుకు వెళతారు..? అనే అంశాలు సర్వత్రా ఆసక్తి రేకిస్తున్నాయి.

జర్నలిస్టుల జీవో నెం.535ను సవరించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల నిమిత్తం విడుదల చేసిన జీవో నెం.535ను సవరణ చేయాలని పలు జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ ఎన్ ఏ) అధ్యక్షుడు పి. సత్యనారాయణ మాట్లాడుతూ జీవో నెం535 యధాతధంగా అమలు చేస్తే అనేకమంది సీనియర్ జర్నలిస్టులు స్థలాలు కోల్పోతారన్నారు. జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం ఉచితంగా లేదా నామ మాత్రపు ధరకు కేటాయించాలని తెలిపారు. భర్త ,భార్య పేరుపై స్థలం ,ఇల్లు ఉంటే అర్హత లేదనే నిబంధనను తొలగించా లన్నారు. ప్రభుత్వ స్కీములు కింద స్థలాలు, ఇళ్లు పొందిన వారు వాటిని రద్దు చేసుకొని ఈ స్కీం కింద పొందే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జర్నలిస్టు ప్రతినిధులకు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు జరగాల్సిన ధర్నాను మీడియా సమావేశంగా మార్చామన్నారు. ప్రభుత్వ భూముల్లో స్థలాలు కేటాయిస్తే ఉచితంగానే ఇస్తామని , ప్రైవేటు భూములు కొనుగోలు చేస్తేనే కొంత సొమ్ము జర్నలిస్టు చెల్లించాల్సి ఉంటుందని,భార్యా,భర్త పేరు మీద స్థలాలు ఉన్న వారికి అర్హత కల్పిస్తామని ,ప్రభుత్వ ఇతర స్కీముల ద్వారా స్థలాలు, గృహాల కోసం ఎంపికైన వారు రద్దు చేసుకొనే వెసులుబాటు కల్పిస్తామని మౌఖికంగా సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన హామీని స్వాగతిస్తున్నామన్నారు. అయితే అధికారులు, జర్నలిస్టులకు స్పష్టత ,అవగాహన కోసం రాతపూర్వక ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సంక్రాంతి నాటికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధవలేశ్వరపు రవికుమార్ మాట్లాడుతూ ఎంతో కాలంగా జర్నలిస్టులు స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని జీవోలో కఠిన నిబంధనలు తొలగించి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం స్థలాలు ఇవ్వాలన్నారు. కోవిడ్ ,ఇతర అనారోగ్య కారణాలు, రోడ్డు ప్రమాదాలతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని తెలిపారు. . ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు రావులవలస రామచంద్రరావు మాట్లాడుతూ అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని జర్నలిస్టు సంఘాలన్నీ హర్షం వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది ప్రెస్ అక్రిడేషన్ లేనప్పటికీ సీనియారిటీ ప్రాతిపదికన వర్కింగ్ స్థలాలకు కేటాయించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించే నిమిత్తం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ, ఆర్డీవోలకు వినతిపత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె .చంద్రమోహన్, జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తనరావు, ఐడిజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టీ .నానాజీ (నాని), విశాఖ స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్, ఏపీజేయూ జిల్లా కార్యదర్శి ఎం శ్రీహరి, సీనియర్ జర్నలిస్టులు వాసు కన్నా, కేశనావల్లి కోటేశ్వరరావు, వి విజయ్ కుమార్ స్వామి , నాయుడు, బి. నారాయణరావు, అబ్బాస్ , ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రతినిధులు కుమార్, చందూ యాదవ్, కమలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు జర్నలిస్ట్ ఫోరమ్, విశాఖ ఓల్డ్ సిటీ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

నేడు కూడా ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - రావికమతం : వాటర్ల ప్రత్యేక నమోదు కేంద్రం మండలంలో అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఆదివారం కూడా కొనసాగుతుందని మండల ప్రత్యేక అధికారి బి రవికిరణ్ తెలిపారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి అర్హులైన ఓటర్ ఉపయోగించుకోవాలని కోరారు అర్హులైన వారికి ఓటు హక్కు ఉండాలన్నదే ఎన్నికల కమిషన్ లక్ష్యమని తెలిపారు దీనికోసం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఆదివారం కూడా సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు . కొత్త ఓటర్లు నమోదు సవరణ, తొలగింపులు చేర్పులుకు సంబంధించిన దరఖాస్తులు కూడా ఈ శిబిరం లో తీసుకుంటామని తెలిపారు వివిధ పార్టీల రాజకీయ నాయకులు కూడా శ్రద్ధ తీసుకొని తప్పులు లేని ఓటర్ల జాబితాకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ మురళిధర్, వీఆర్వో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని పంచాయతీ సెక్రెటరీ మచ్చా వీర్రాజు అన్నారు మండలంలోని ఖండివరం గ్రామం లోని ఎంపీపీ పాఠశాలలో పోలింగ్ బూత్ వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓట్లు నమోదు చనిపోయిన వారి ఓట్లు తొలగింపు ఓట్లలో తప్పు ఒప్పులు ఉంటే సరి చేయుటకు దరఖాస్తులు చెసికోవాలన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వో రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విశాఖకు చంద్రబాబు రాక...

ఘన స్వాగతం పలికేందుకు శ్రేణులు సన్నద్ధం...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నేడు సింహాచలం అప్పన్న స్వామి దర్శనం కోసం విశాఖ రానున్నారు. చంద్రబాబు అరెస్టు అనంతరం బెయిల్ పై వచ్చిన చంద్రబాబు తొలిసారి విశాఖ రానున్న నేపథ్యంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు సన్నద్ధం అవుతున్నాయి. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జూన్ 1 ఇంచార్జ్ దామచర్ల సత్య జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఆదివారం నగరానికి వస్తున్న చంద్రబాబు నాయుడు పర్యటన యువ నేత నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ఈనెల 7వ తేదీన జరుపుకుంటున్న సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి రావు, దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గండి బాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, నియోజకవర్గాల ఇన్చార్జులు కోళ్ల లలిత కుమారి, చిక్కాల విజయ్ బాబు, కోరాడ రాజబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, బైరెడ్డి పోతన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్‌లో కార్తీకదీపోత్సవం

టీటీడీ జెఈఓ శ్రీమతి సదా భార్గవి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పవిత్రమైన కార్తీక మాసంలో డిసెంబర్ 11న వైజాగ్‌లో దాతల సహకారంతో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ జెఈఓ శ్రీమతి సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో జెఈఓ శనివారం సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈఓ మాట్లాడుతూ కార్తీకదీపోత్సవంలో భాగంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన రికార్డింగ్ పనుల కోసం ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ సహకారం తీసుకోవాలని సూచించారు. అవసరమైన విభాగాల నుండి ముందస్తుగా డెప్యుటేషన్ పై సిబ్బందిని పంపాలన్నారు. స్థానిక పోలీసుల సహకారం తీసుకొని తగిన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తగినంతమంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలని, మీడియాతో సమన్వయం చేసుకోవాలని పీఆర్వో డా.టి.రవికి సూచించారు. ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం కోసం తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేదపఠనం కోసం తిరుమల ధర్మగిరి వేద పాఠశాలతో పాటు ఎస్వీ వేద వర్సిటీ నుంచి వేదపండితులను ఆహ్వానించాలన్నారు. అనంతరం దాతలతో వర్చువల్ సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. వేదిక ను త్వరితగతిన ఖరారు చేయాలని దాతలను కోరారు. ఈ సమావేశంలో ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ అవధాని, ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీ సోమయాజులు, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి శ్రీ రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. విభీషణ శర్మ, వర్చువల్ సమావేశంలో ఎస్ఇ-2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి, దాతలు శ్రీ రాజేష్, శ్రీ హిమాంశుప్రసాద్, శ్రీ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలోని మారు మూల గిరిజన గ్రామం టేకులూరు అంగన్వాడీ కేంద్రం వద్ద చిన్న పిల్లలకు వ్యాధి నిరోధకక టీకాలు కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ చిన్నపిల్లల పట్ల వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పూనెం సత్యనారాయణ. అంగన్వాడీ టీచరు. ఏఎన్ఎం.ఆశా.గ్రామస్తులు పాల్గొన్నారు.

అమృతం పండించే, ఆహారంగా తీసుకునే వారి కోసం 4వ ఆర్గానిక్ మేళా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అమృతం పండించే, ఆహారంగా తీసుకునే వారి కోసం 4వ ఆర్గానిక్ మేళా భారత కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు జలగం కుమార్ స్వామి నిర్వహిస్తున్నాం అని అన్నారు. శనివారం బివికె కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆంధ్రా యూనివర్సిటీ మద్దిలపాలెం గ్రౌండ్‌లో ఆర్గానిక్ మేళా గో ఆధారిత ప్రకృతి రైతు సంఘం నేతృత్వంలో ఆర్గానిక్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ప్రకృతి ఆధారిత పంటలను విస్తారంగా పండించడం ద్వారా జల, వాయు, భూమి కాలుష్యం నివారించ వచ్చని వివరించారు .60 సంవత్సరాల క్రితం రసాయన ఎరువులు, రసాయన క్రిమిసంహారకాలు, రసాయన కలుపుతీత మందులు వినియోగించడం వల్ల ఆరోగ్యంగా జీవించడానికి ఉపకరిస్తుంది అన్నారు. ఎనిమిదవ తేదీ ఉత్తరాంధ్ర రైతుల సమావేశం నిర్వహిస్తామని, తొమ్మిదవ తేదీ గ్రాడ్యుయేట్ రైతుల సమావేశం ఉంటుందని, పదవతేది మిద్దె తోట రైతుల సమావేశం, 11 వ తేదీ ఆర్గానిక్ వ్యాపారం చేసే వారితో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం ఫుడ్ ప్రాసెసింగ్ శిక్షణా కార్యక్రమం, 11వ తేదీ మధ్యాహ్నం డాక్టర్ రవివర్మ ఆరోగ్య సలహాలు, సూచనలు ఉంటాయని పేర్కొన్నారు. సిటి టెర్రస్ గార్డెన్ సభ్యులు అరుణ, సరితలు మిద్దె తోటలు పెంచే అంశాలు గురించి సమీక్ష సమావేశంను కూడా జయప్రదం చేయండి అని కోరారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి రైతుసంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్య వర్మ, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, మేళా ప్రతినిధులు అశోక్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమ శాఖలో

కాంట్రాక్ట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ప్రాజెక్టు అసిస్టెంట్, బ్లాక్ కోఆర్డినేటర్ ఉద్యోగాలకు కాంట్రాక్టు పద్ధతిన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శాఖ పథక సంచాలకులు కే.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రెండు ఉద్యోగాలు అనకాపల్లిలోను, బ్లాక్ కోఆర్డినేటర్ రావికమతంలో పనిచేయవలసి ఉంటుందన్నారు. ఈ ఉద్యోగాలు కాంట్రాక్టు పద్ధతిన నియామకం ఉంటుందని, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కు స 25- 40సం. మధ్య వయసు ఉండాలని, డిగ్రీ లేదా కంప్యూటర్ సైన్స్ లేదా ఐటీ ఉత్తీర్ణత ఉండాలని, అప్లికేషన్ మెయింటెనెన్స్ అండ్ సపోర్ట్ లో 2 సం.ల అనుభవం, స్థానిక భాషలో చక్కగా మాట్లాడడం రాయడం వచ్చి ఉండాలని, కంప్యూటర్ విజ్ఞానం కలిగి ఉండాలని, ఫీల్డ్ వర్క్ చేయవలసి ఉంటుందని, స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టు అసిస్టెంట్ 25 నుండి 40 సం.ల మధ్య వయసు, పర్యవేక్షక నైపుణ్యం సామర్థ్యసముపార్జన (కెపాసిటీ బిల్డింగ్) లో 2 సంవత్సరాల పనిచేసిన అనుభవం స్థానిక భాషలో మాట్లాడడం, రాయడం తో పాటు ఆంగ్లంలో కూడా ప్రావీణ్యత కలిగి ఉండాలన్నారు. బ్లాక్ కోఆర్డినేటర్ ఉద్యోగానికి 25 నుండి 40 సం.ల వయసు, డిగ్రీ పూర్తి చేసి ఉండాలని సాంకేతికత మరియు సాఫ్ట్వేర్ అప్లికేషన్స్ లో 2 సం.ల అనుభవం, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ ఉద్యోగాలు సంవత్సరకాలం(12 నెలలు) కు మాత్రమే భర్తీ చేయబడతాయని, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులకు రాష్ట్ర విధానం వర్తించదని బ్లాక్ కోఆర్డినేటర్ పోస్ట్ కు ఓసి మహిళ క్యాటగిరి అని వివరించారు. అర్హత నిర్ణయ ప్రమాణాలు తదితర పూర్తి వివరాలు దరఖాస్తుఫారం కొరకు www.anakapalli.ap.nic.inలో లభ్యం అవుతుందన్నారు. అర్హత ధ్రువపత్రాల నకళ్ళు గెజిటెడ్ అధికారి అటస్టేషన్ చేయించి పూర్తి చేసిన దరఖాస్తుతో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం ప్లాట్ నెంబర్3, విశాఖ ఫైనాన్స్ సంక్షేమ సంఘం ఎదురుగా నూకాలమ్మ గుడి రోడ్డు గవరపాలెం అనకాపల్లి వారికి 14-12- 2023 తేదీన సా.గం.5-00 లలోపు అందేలా పంపించాలన్నారు.

పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు

విశాలాంధ్ర - పాయకరావుపేట : నియోజక వర్గంలో ఉన్న దక్కన్, హెటెరో పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సముద్ర తీరం వెంట, మత్స్యకార గ్రామాలకు సమీపంలో పరిశ్రమలకు పెట్టినా మత్స్యకారులకు, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వక పోవడం దారుణమన్నారు. స్థానిక వనరులు ఉపయోగించుకొని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వక పోవడం ఈప్రాంత నిరుద్యోగులను మోసం చేయడమేనని తెలిపారు. పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించడంలో అటు ప్రభుత్వం, ఇటు ప్రజా ప్రతినిధులు విఫలం చెందారన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లేక, ఉన్న పరిశ్రమల వల్ల వ్యర్థాలు సముద్రంలో కలిసి మత్స్య సంపద నాశనమై, మత్స్యకారులు వారి కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగులు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. పరిశ్రమల్లో జరిగే అవకతవకలు బయట పడతాయని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం లేదా అని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొవిరి వెంకటేష్, శివ, కోదండ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీవోలు వచ్చినా...విడుదల కాని చెరకు బకాయిలు : కాసుబాబు

విశాలాంధ్ర - కే కోటపాడు : చెరకు రైతుల బకాయిలు విడుదల చేసేసాం... అంటూ ప్రభుత్వం జీవో ఇచ్చి నేటికీ 20 రోజులు దాటినా నిధులు రాకపోవడం విడ్డూరంగా ఉందని చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు ఎద్దేవా చేశారు. కే కోటపాడు లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గత క్రషింగ్ సీజన్లో 2 లక్షల21 వేల 246 టన్నుల చెరుకు క్రషింగ్ జరిగిందన్నారు . టన్నుకు 2821.25 చొప్పున మొత్తం 62.41 కోట్లు రైతులకు చెల్లించవలసి ఉందన్నారు. కానీ టన్నుకు 2500 చొప్పున 55.26 కోట్లు మాత్రమే రైతులకు చెల్లించారని అన్నారు. మిగిలిన 321 చొప్పున మొత్తం 7.1 కోట్లు , చెరుకు రవాణా చార్జీల రూపంలో మరో రెండు కోట్లు మొత్తం 9.1 కోట్ల రూపాయలు అందాల్సి ఉందన్నారు. కార్మికుల వేతన బకాయిలు ఫ్యాక్టరీ ఓవర్ హాలింగ్ పనులకు మొత్తం అన్నింటికీ 25 కోట్ల రూపాయలు ఇవ్వాలని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ అధ్యక్షతన మూడు నెలల క్రితం ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధికారులు ప్రభుత్వానికి నివేదించారని , ప్రస్తుతం ఆ నివేదికలన్నీ బుట్ట దాఖలు అయ్యాయని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన మహాజనసభలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీలు సీఎం ఫైలుపై సంతకం పెట్టేసారని రెండు రోజుల్లో రైతుల ఖాతాలకు ఏడు కోట్ల రూపాయలు జమవుతాయని రైతుల సమక్షంలో ఆర్భాటంగా ప్రకటనలు చేసేసారని అన్నారు. రెండు రోజులు కాదు కదా రెండు నెలలు దాటినా నిధులు విడుదల కాలేదన్నారు. తక్షణమే నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈనెల 8, 9,10 తేదీల్లో రాజమండ్రిలో జరుగుతున్న రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో గోవాడ సుగర్స్ ఆర్థిక పరిస్థితి పై చర్చించడం జరుగుతుందని అన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - జిమాదుగుల : మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ సమావేశం తూతూ మంత్రంగా జరిగింది సర్వసభ సమావేశం జరుగు ఒకరోజు ముందు మాత్రమే సర్పంచులు ఎంపీటీసీలకు నోటీసులు ఇవ్వడం ఏంటని ఎంపీడీవో జై సాగర్ ను సర్పంచులు ఎంపీటీసీలు నిలదీశారు ఆయన బదులిస్తూ ఈసారి అలా కాకుండా 15 రోజులు ముందే నోటీసులు ఇచ్చే ఏర్పాటు చేస్తానని తెలిపారు లువాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర మాట్లాడుతూ సర్వసర సమావేశంలో సమస్యలను అధికారులు రాసుకుని తీర్మానం చేయడం తప్ప సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు, జిమాదుగుల సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ పలు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోడ్లపై తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతుంటే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హాస్టల్లో వార్డెన్లు ఏం చేస్తున్నట్టు అని ఏ టి డబ్ల్యూ ఓ, నీ నిలదీశారు, స్థానిక ఎంపీపీ కొర్ర పద్మ మాట్లాడుతూ సర్వసభ సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఎన్నిసార్లు పలు సమస్యలు అధికారులకు దృష్టికి తీసుకువచ్చిన సమస్యల తీర్చటంలో మాత్రం పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారని సర్వసభ సమావేశం జరిగినప్పుడు మాత్రమే అధికారులు పుస్తకాల్లో సమస్యలు రాసుకుంటున్నారే తప్ప సమస్యలు తీర్చే విధంగా అధికారులు కృషి చేయట్లేదని ఆమె ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎం వెంకటలక్ష్మి వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో గండిగుండం హైవే నుండి రామవరం వరకు రోడ్డుకు శనివారం శంకుస్థాపన చేశారు సుమారు 16 లక్షలు రూపాయలతో ఈ రోడ్డు పనులు చేసి పూర్తి చేస్తామని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను ,రామకృష్ణ, గండిగుండం సర్పంచ్ శ్రీను, మామిడిలోవ ఎంపీటీసీ దోలా గౌతమి ఆనంద్, ఎంపిటిసి ఉప సర్పంచ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సమస్యలు తక్షణమే పరిష్కారం

జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్యలింగం

విశాలాంధ్ర - హుకుంపేట : ఆపదలో ఉంటు కష్టా, నష్టాల్లో ఉన్న ప్రతీ ఒక్కరికి ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, జగనన్న పాలనలో సమస్యలు తక్షణమే పరిస్కారం అవుతుందని జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం అన్నారు. మండ లంలోని సూకురు పంచాయితీ బిరి సింగి గ్రామానికి చెందిన పుట్టుకతో వికలాంగుడైన వంతాల బుజ్జిబాబు 17 సంవత్సరాల వ్యక్తికి, సికిల్ సెల్ అనీమియాతో బాదపడుతున్న చట్రాయిపుట్టు గ్రామానికి గోమంగి గౌతంమీనాను 14ఏళ్ళ బాబుకి నూతనంగా మంజురైన వికలాంగుల పించను మరియు సికిల్ సెల్ అనీమియ పించిన జడ్పిటీసీ సభ్యుడు, స్థానిక నాయకులతో కలిసి శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజనుల అభ్యున్నతేల లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ కష్టాలు దృష్టిలో పెట్టు కుని ప్రభుత్వం పించను మంజురు చేయడం సంతోషకరమని, ప్రభు త్వానికి ఋణ పడి ఉంటామని జిల్లా కలేక్టర్ వారికి, జెడ్పిటీసీ, స్థానిక ఎంపిటీసీ,సర్పంచ్లకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ కిలగడ సింహాచలం, సర్పంచ్ దనసాని సత్యవతీ, నాయకులు దనసాని మురళి, చిన్నెశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూతులు సందర్శించిన

జిల్లా అధికారి కిరణ్ కుమారి

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం రాచపల్లి మరియు తామరం ఎంపీయుపి స్కూల్లో కేంద్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 2 3 తేదీల్లో దేశవ్యాప్తంగా తలపెట్టిన ఓటర్ల జాబితాలో పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా కోఆపరేటివ్ అధికారిని పి ఎస్ ఆర్ కిరణ్ కుమారి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బి ఎల్ వో లు ఈరోజు కూడా పోలింగ్ బూతులు వద్ద ఓటర్ల జాబితాలు పరిశీలన చేపడతారని ఓటర్లు అప్రమత్తంగా ఉంటూ చేర్పులు మార్పులు తొలగింపులు సక్రమంగా ఉన్నది లేనిది చూసుకోవాలని ఆమె అన్నారు.

ఎమ్మెల్యే తండ్రి అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ : మండలంలోని వాడచీపురుపల్లి రెవెన్యూలో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తండ్రి భూ కబ్జాలు, అక్రమ మైనింగ్‌కు పాల్పడు తదున్నారని సీపీఎం జిల్లా కార్యధర్శి కె లోకనాథం ఆరోపించారు. తక్షణమే జిల్లా యంత్రాంగం స్పంధించి ఈ అక్రమాలపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. శనివారం సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణతో కలిసి ఆయన వాడచీపురుపల్లి తూర్పు, పశ్చిమ రెవెన్యూల్లో మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం లోకనాథం మాట్లాడారు. తూర్పు రెవెన్యూ సర్వేనెంబర్ 297లో 11.97 ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఎమ్మెల్యే తండ్రి చేపలచెరువులకు అక్రమంగా మట్టిని తరలించుకు పోయారన్నారు. మట్టిని తరలించడంతో ఆ ప్రభుత్వ స్థలం సుమారు 20 అడుగుల లోతు గోతులతో చేపలచెరువుగా మారిపోయిందన్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి విలువ సుమారు మూడున్నర కోట్లు ఉంటుందన్నారు. ఇక్కడ మట్టిని మొత్తం దోచేసి పక్కనున్న పశ్చిమ రెవెన్యూలో ప్రస్తుతం అక్రమ తవ్వకాలకు దిగారన్నారు.గత కొన్ని రోజులుగా రాత్రి పగలు అన్న తేడాలేకుండా నిత్యం మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ ఆయా శాఖాధికారులు స్పంధించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ఎమ్మెల్యే, అతని కుటుంబ సభ్యులు ఇలా అక్రమాలకు పాల్పడితే ప్రజలకు జవాబుదారి తనం ఏముంటుందని ప్రశ్నించారు. అధికారమే అండగా ఎమ్మెల్యే ప్రభుత్వ ఆస్తులను లూటీ చేస్తున్నారని విమర్శించారు. పైగా ఇంత జరుగుతున్నా కూడా ఇటు రెవెన్యూ, అటు మైనింగ్ అధికారులు పట్టించు కోకుండా స్వామిభక్తిని చాటుకోవడం సిగ్గుచేటన్నారు. మరో పక్క మండలంలో ఎమ్మెల్యే అనుచరులు యధేచ్ఛగా ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌లు జరుపు తుండగా తానేమీ తీసిపోలేదన్నట్లు ఈ విధంగా చేపలచెరువులను పూడ్చుదానికి అక్రమ మార్గంలో వెళ్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే ఈ రకంగా అక్రమాలకు పాల్పడ్డమే కాకుండా అన్ని మట్టి తవ్వకాల్లోను ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని వీసీఎం నేతలు ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే,అతని కుటుంబ సభ్యులు అక్రమాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించాలని కోరారు.

అల్లూరి పోరాట ప్రాంతాలను పరిరక్షించండి

విశాలాంధ్ర - అడ్డతీగల : అల్లూరి నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా అల్లూరి నడయాడి పోరాటాలు సాగించిన ప్రాంతాలను స్మారక చిహ్నాలను పరిరక్షించు కోవాలని అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఈ సందర్భంగా తెలియజేశారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో అల్లూరి చరిత్రలో ప్రధాన ఘట్టాలు డివిజన్లో రంపచోడవరం. అడ్డతీగల రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లపై అల్లూరి దాడి చేయడం జరిగిందని అడ్డతీగల మండలం పైడి పుట్ట గ్రామం ప్రధాన స్థావరం గా ఉండేదని. అక్కడే ఆయన తపస్సు చేసే వారిని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నూతన కార్యవర్గాన్ని అన్ని మండలాల నుంచి వచ్చిన ప్రతినిధులతో సభ జరిగే నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షులుగా చోడిశెట్టి సుబ్బారావు ఉపాధ్యక్షులుగా శేషాచార్యులు. ప్రధాన కార్యదర్శిగా లంకా ప్రసాద్. అధికార ప్రతినిధులుగా జంగేటి సత్తిబాబు సోమిరెడ్డి రాజు రామన్న శ్రీనివాస్. ను ఎన్నుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఉత్తమ సేవలకు గాను ప్రత్యేక ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర - రావికమతం : అనకాపల్లి జిల్లాలోని ప్రత్యేక ఉపాధ్యాయులకు జి.వి.ఎం.సి టౌన్ గర్ల్స్ హైస్కూల్ నందు జిల్లా స్థాయి ఒక్కరోజు వృత్యంతర శిక్షణా కార్య క్రమంలో భాగంగా రావికమతం మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు అందించిన ఉత్తమ సేవలకు గాను రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య అధి కారులు డాక్టర్ వై నరసింహం , డాక్టర్ పి అమ్మి నాయుడు మరియు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయ అధికారిణి శ్రీమతి శకుంతల రావికమతం మండలం మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడికి శనివారం సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యా యుడు మహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సేవలు సదుపాయాలను వారికి అందిస్తూ , అలాగే వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతూ, వారికి అవసరమైన ఉపకరణాలను ప్రభుత్వం నుండే కాకుండా దాతలు ద్వారా కూడా సమీకరించి వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మండల దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు గాను సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం అధికారులు మరియు జిల్లా అధికారులు శాలువా తప్పి ఘనంగా సన్మానించడం జరిగింది అని అన్నారు.

హామీలు నిలబెట్టుకోకుంటే ఆందోళన తప్పదని హెచ్చరిక

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : హామీలు నిలబెట్టుకోకుంటే ఆందోళన తప్పదని స్టీల్ సిఐటియు మరియు మిత్రపక్షాల నాయకులు హెచ్చరించారు. నేటి సాయంత్రం స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) శ్రీ ఎస్ సి పాండే ఆహ్వానం మేరకు స్టీల్ సిఐటియు మరియు మిత్ర పక్షాల ప్రతినిధులు టిఎన్‌డిసి సమావేశ మందిరంలో డిపి మరియు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో నడపడం చేతకాని యాజమాన్యం, కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయలేని యాజ మాన్యం యూనియన్ ప్రతి నిధులను పరిపాలన భవనంలోకి రానివ్వ కుండా కంచెలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తేనే నేడు తొలగింపులు జరిగాయని ఆయన అన్నారు. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, భవిష్యత్తులో సకాలంలో జీతాలు చెల్లించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని ఆయన హెచ్చ రించారు. దీనికి తోడు యాజమాన్యం పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేసే పేరుతో జిందాల్ ను ప్లాంట్ లోకి ఆహ్వానిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, జిందాల్ స్థానంలో సెయిలును అనుమతించి పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటీ దాస్ మాట్లా డుతూ కార్మికులు హాస్పటల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. సకాలంలో క్లస్టర్ ప్రమోషన్లు టెస్టులు నిర్వహించడం లేదని, పిఎఫ్ జాయినింగ్ తేదీలలో తప్పులు సరిచేయాలని, దివ్యాంగులకు సెయిల్ మాదిరిగా రెండు టీఏలు ఇవ్వాలని, గంట్యాడ రోడ్డులో ట్రాఫిక్ ను భద్రతా సమ యాలను అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఆపాలని డిమాండ్ చేయడం జరిగింది. హామీలు నిలబెట్టుకొని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. దీనిపై డిపి స్పందిస్తూ నిర్దిష్ట సమయంలో సమస్యలను పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.అప్పారావు, పి శ్రీనివాస రాజు, డివి రమణారెడ్డి,డి సురేష్ బాబు, సిహెచ్ సన్యాసిరావు, యు వెంకటేశ్వర్లు, మరిడయ్య, కృష్ణమూర్తి, గంగాధర్, పుల్లారావు, కెవి.సత్య నారాయణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

దివ్యాంగులకు చట్టసభలు, నామినేటెడ్ పదవుల్లో ప్రవేశం కల్పించాలి

విశాలాంధ్ర - పెందుర్తి : దివ్యాంగులకు చట్ట సభలు, నామి నేటెడ్ పదవుల్లో ప్రవేశం కల్పిం చాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి దివ్యాంగులకు అందని ద్రాక్ష వలే మిగులుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఆర్టికల్ 14 నుండి 19 వరకు సమాజంలో పౌరులందరూ సమానమేనని ఎలాంటి వివక్షలు ఉండరాదని పేర్కొన్నారు. ఇవేవీ కూడా దివ్యాంగులకు దక్కడం లేదని ఆక్షేపించారు. సమాజంలో నేటికీ వారు ద్వితీయ శ్రేణి పౌరుల్లాగానే బ్రతకాల్సి వస్తోందని, దివ్యాంగులు అంటేనే చిన్న చూపు చూస్తున్నారన్నారు. ప్రమోషన్లు, బదిలీల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ఆరోగ్య అసమానతల గల దివ్యాంగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సుగమ్య అభియాన్ భారత్ చట్టం దివ్యాంగులకు పూర్తిగా ఉపయోగ పడాలని, ప్రభుత్వ విద్య సంస్థలతో పాటు పేరొందిన ప్రైవేట్ విద్యా సంస్థల్లో కూడా వారికి రిజర్వేషన్లు, పూర్తి ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు. ఫిలిపియన్స్, దుబాయ్,యూ ఏ ఈ తదితర దేశాల్లో నిర్వహిస్తున్న మోడల్ డిజేబిలిటీ మనదేశంలో కూడా చేపట్టడం వలన దివ్యాంగులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆర్టికల్ 41 ప్రకారం దివ్యాంగులకు ఆర్థిక స్వావలంబన కల్పించి వారి అభివృద్ధికి పని కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. డిసెంబర్ మూడో తేదీన మనం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటున్నామని, దేశ వ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం,రైల్వే, విమాన ప్రయాణలలో సౌకర్యాలు, అంత్యోదయ రేషన్ కార్డులు, నామినేట్ పదవుల్లో, చట్టసభలలో రిజర్వేషన్లు, సామాజిక భద్రత, మహిళా దివ్యాంగుల రక్షణ వంటి అన్ని సదుపాయాలు పూర్తిగా అమలు అయ్యే దిశగా ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి నిర్దేశం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరఫున ఆ సంఘం చైర్మన్ మూల వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

మెగా జాబ్ మేళాలో 1828 మంది ఎంపిక

ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో స్థిరపడాలని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు శనివారం జాబ్ నెలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మొదటి రోజు 1256, రెండవ రోజు 572ది మంది ఆయా ఆయా కంపెనీలో ఉద్యోగాలు లుపొందారు.అదేవిధంగా ఉద్యోగాలు పొందని నిరుద్యోగులు ఎవరునిరుత్సాహం చెందకుండా వారందరికీ ఆదారి ఆనంద్ కుమార్ సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. . అనంతరం వైఎస్ఆర్ సీపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు రెహమాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ బెన్నీ , ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, వైఎస్ఆర్ టి యూ సీ అధ్యక్షులు పుర్రె సురేష్, మండల పార్టీ అధ్యక్షులు అంగ రాంప్రసాద్, నమ్మి శ్రీను పలు కంపెనీల ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

ముమ్మరంగా అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - హుకుంపేట : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా సచివలయ కేం ద్రాల పరిధిలో మంజురైన రూ.20ల క్షల నిధులతో గ్రామల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతుంది. మండలంలోని ములియ పుట్టు పంచాయితీ కేంద్రాంతో పాటు భీరం,కుల్లుపాడు గ్రామల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు నిర్మాణానికి శనివారం స్థానిక సర్పంచ్ సుబ్బరి చంటమ్మ కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంబించారు. ఈ సంద ర్భంగా ఆమే మాట్లాడుతు పంచా యితీ పరిధిల్లో అన్ని గ్రామలో మౌళి క సదుపాయల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ పంచాయితీలో గతంలో ఏ ప్రభుత్వం. ఏ నాయకుడు చేయాలనేంతంగా జగనన్న ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

జిల్లాలో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి : బుద్ద నాగజగదీశ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అధికార ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న అక్రమ, అనధికారిక గ్రావెల్ తవ్వకాలపై తక్షణమే జ్యూడిషయల్ ఎంక్వయిరీ చేయించాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి మండలంలో శంకరం పంచాయతీ శంకరం గ్రామంలో కొండ సర్వే నెంబరు 56లో జరుగుతున్న కొండ తవ్వకాలను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సహజ వనరుల దోపిడీ వెనుక అధికార పక్షం నేతలున్నారని, అందుకు అధికారులు అండగా నిలిచారని ఆయన ఆరోపించారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని, అయినా పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో అనకాపల్లి, కశింకోట తదితర మండలాల్లో గత నాలుగున్నరేళ్లుగా ఇసుక, మట్టి, గ్రావెల్, గ్రానైట్ కొండలు సహజ వనరులను దోపిడీ చేస్తున్న భాగోతాలు ప్రసార మాధ్యమాల్లో కథనాలు వెలువడుతున్నా అధికారయంత్రాంగం మొద్దునిద్రలో ఉండడం సిగ్గుచేటన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో గడిచిన 15 రోజులుగా కొండ సర్వే నెంబర్ 56లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ తవ్వకాలకు ప్రభుత్వానుమతులు లేవన్నారు. కొండ తవ్వకం భారీ యంత్రాలతో జరుగుతున్న సంబంధిత అధికార యంత్రాంగంపట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని నాగ జగదీష్ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో అటు ప్రభుత్వ ఆస్తులకు ఇటు ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆయన దుయ్యబట్టారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న దోపిడీదారులపై వాళ్లకు అండగా నిలుస్తున్న పాలకులపై క్రిమినల్ కేసులు తక్షణమే నమోదు చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. సందర్భన కార్యమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కరణం సన్యాసిరావు, కర్రి శ్రీనివాసరావు, బొట్ట రమణాజీ, జనపరెడ్డి గణేష్, కోట్ని రామకృష్ణ, కొణతల శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు, మళ్ల శివన్నారాయణ, దాడి వేణు ఉన్నారు.

కలెక్టరేట్, జివిఎంసిలలో తుఫాను కంట్రోల్ రూములు ఏర్పాటు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ మిచాంగ్ తుఫాన్ కారణంగా జిల్లా కలెక్టరేట్, జివిఎంసి విభాగంలో తుఫాను కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలక్టర్ డా ఏ మల్లిఖార్జున తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ కంట్రోల్ రూం. 0891-2590102, 0891-2590100 , జివిఎంసి విభాగంలో టోల్ ఫ్రీ నెం. 18004250009 కంట్రోల్ రూమ్ నెం. 0891-2869106 ఫోన్ నంబర్లతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. తుఫాను సమాచారాన్ని పట్టణ ప్రజలు పొందవచ్చని, గ్రామాల్లో పరిస్థితులను తెలియజేయవచ్చని అన్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదు

బంగాళాఖాతం ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వలన రాష్ట్రంలోని తీర ప్రాంతంలో ఈదురు గాలులతో పాటు సముద్రపు అలలు ఎగిసి పడే అవకాశముందని జారీ చేసిన హెచ్చరికను అనుసరించి తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి సిద్ధంగా ఉండాలని కలక్టరు డా ఏ మల్లిఖార్జున ఆదేశించారు. తుఫానుపై రాష్ట్ర ప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ చేసిన హెచ్చరికను అనుసరించి శనివారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా జివిఎంసి కమీషనర్ సిఎం సాయి కాంత్ వర్మ తో కలిసి అత్యవసర సమావేశాన్ని కలక్టరు ఏర్పాటు చేశారు. ఈ నెల 4, 5 తేదీలలో మిచాంగ్ తుఫాను మూలంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు.

తుఫాన్‌తో రైతులు అప్రమత్తం

విశాలాంధ్ర - యస్.రాయవరం : బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాన్ నేపథ్యంలో వరి రైతులు అప్రమత్తమయ్యారు. వ్యవసాయ శాఖ ఆదేశాలు స్థానిక సిబ్బంది సూచనలతో మండలంలోని పలు గ్రామాల్లో వరి రైతులు పండిన వరి ను కోతల కోయ కుండా నిలిపియడం అంతేకాకుండా కోతలు కోసిన రైతులు ముందస్తుగా వరి దుబ్బులు కుప్పలు పెట్టడం జరిగింది. అంతేకాకుండా రక్షణ చర్యలుగా కొన్నిచోట్ల పరదాలను కట్టారు. తుఫాను తగ్గి వరకు రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచన చేయడం జరుగుతుంది.

విశాఖ బాలోత్సవం 2023 పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గాజువాక : ఈనెల 14, 15, 16 తేదీలలో విశాఖపట్నం లో జరుగబోవు బాలోత్సవ్ కార్యక్రమ పోస్టర్ ను శనివారం గాజువాక డ్రైవర్స్ కాలనీ సాయి విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో జిప్సా అధ్యక్షుడు పాలవలస భాస్కర రావు, బాలోత్సవం అధ్యక్షులు పిల్లలమర్రి రఘు, ఉపాధ్యక్షులు డా. కె. రమాప్రభ జిప్సా కార్యదర్శి గిరీష్ శ్రీనివాస్,జిప్సా సభ్యులు పి.లక్ష్మణస్వామి, రవి కుమార్, మౌళి తదితరులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. పిల్లల పండుగకు అన్ని ప్రైవేట్ పాఠశాలల నుంచి పిల్లలు పాల్గొంటారు. ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించా లని నిర్వాహకులు కోరారు. బాలల ప్రతిభా పాటవాలూ, శక్తి యుక్తులూ బయటకు తీసుకుని రావడానికి, సృజనను ప్రోత్సహించటానికి ఇది మంచి అవకాశం అని జిప్సా అధ్యక్షుడు కోరారు.

అందుబాటులోకి టాటా సాల్ట్ అయోడైజ్డ్ ఉప్పు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : టాటా సాల్ట్ మరింత గొప్ప నమ్మకంతో, దాని విలువైన వినియోగదారుల శ్రేయస్సు కోసం దాని స్థిరమైన అంకితభావాన్ని పునరుద్ధరించింది. టాటా సాల్ట్ ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం అధిక-నాణ్యత, అయోడైజ్డ్ ఉప్పును అందించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రాంతంలోనే కాకుండా భారతదేశం అంతటా శుద్ధీకరణ మరియు నాణ్యతకు బెంచ్‌మార్క్‌గా నిలిచిన టాటా సాల్ట్, ప్రయోగశాల పరీక్ష ద్వారా ధృవీకరించబడినట్లుగా, దేశవ్యాప్తంగా 100 ఉప్పులలో అత్యున్నతంగా శుద్ధి చేయ బడిన సాల్ట్ గా ఉద్భవించింది. పరిశ్రమలో అగ్రగామిగా, టాటా సాల్ట్ దేశం యొక్క శ్రేయస్సు పట్ల తమ నిబద్ధతకు గర్విస్తుంది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్- ఇండియా, ప్రెసిడెంట్ దీపికా భాన్ మాట్లాడుతూ , "భారతదేశం యొక్క అయోడైజేషన్ ప్రయాణానికి మార్గదర్శకుడిగా, టాటా సాల్ట్ అయోడిన్ లోపంపై దేశం యొక్క పోరాటంలో కీలక పాత్ర పోషించిందన్నారు.

ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలను తనిఖీ

విశాలాంధ్ర - చోడవరం : ఓటరు నమోదుకు మండల స్థాయి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు, పోలింగ్ కేంద్రాల ను మండల తహసీల్దార్ తిరుమలబాబు శనివారం పర్యవేక్షించారు. చోడవరం హైస్కూలు, కె.కాలనీ పి.ఎస్.పేట గర్ల్స్ హై స్కూల్, ప్రాంతాల్లో గల 198.204.209.211 సెంటర్లను తనిఖీ చేశారు. తహసీల్దార్ వెంట ఏ.ఎస్.ఓ. ఆర్.రజని కుమారి, వి ఆర్వో.లు తదితరులు పాల్గొన్నారు. బూత్ లెవెల్ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించారు. శని, ఆదివారం రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఉన్నతాధికారులు పరిశీలన తదుపరి అధికారుల ఆదేశాలతో కొత్త ఓటరు జాబితా రూపొందిస్తామని ఏ.ఎస్.ఓ. మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ బిల్ కలెక్టరు సరోజని, బి.ఎల్.ఓ.లు యామిని, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - జిమాడుగుల : మండల కేంద్రంలో నుర్మతి పంచాయితీ బీరం గ్రామంలో శుక్రవారం మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు యుటీఎఫ్ చిరు సహాయం! నిన్న అనారోగ్యంతో మృతి చెందిన జిపిఎస్ (టి డబ్ల్యూ) బీరం పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని సాహితీ ప్రియ కుటుంబ సభ్యులకు జి. మాడుగుల మండల యుటిఎఫ్ శాఖ ద్వారా పరామర్శించి బాధిత కుటుంబీకులకు నుర్మతి స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.రూపవతి వారి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో యు టి ఎఫ్ జి.మాడుగుల మండల శాఖ చిరు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కళారావు, ఈశ్వర నాయుడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - దేవీపట్నం : అడిషనల్ ఎస్పి వీ వీ రంగారావు ఆధ్వర్యంలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రంప చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించానని అలాగే శాంతిభద్రతల విషయంలో రాజీలేదని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడతామని అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని తల్లితండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వారి కదలికలను గమనించాలని ఆయన తెలియజేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

ఘనంగా హిందూ ధార్మిక సమ్మేళనం

విశాలాంధ్ర - పాయకరావుపేట : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో హిందూ దార్మిక మహా సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం నుండి జగతా అప్పారావు కళ్యాణ మండపం వరకు మేళ తాళాలు, భజనలు, తప్పెటగుళ్ళు, కోలాటాలు, డప్పు కళాకారులు, గంగిరెద్దులు, జంగం దేవర్లు, మాల ధారణ గురు స్వాములతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పలువురికి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైసీపీ జిల్లా ప్రచార కమిటి విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, గారా ప్రసాద్, మజ్జూరి నారాయణరావు, జగతా శ్రీను, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సిలర్ ముర్రు ముత్యాలనాయుడు, బైరా దిలీప్ చక్రవర్తి, కె.దుర్గారావు, ఆదారి గంగాధర్, చంద్రి మాలకొండయ్య, లలిత, నక్కా సత్యనారాయణ, కట్టా వీరబాబు, నీలాపు వెంకటరెడ్డి, మేడిశెట్టి దివాణం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : హెరాలీ క్రెస్ట్ చర్చ్‌లో బిషప్ ఎజ్జల బాలరాజు గారిఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ హాజరయ్యారు. సభకు అధ్యక్షత వహించిన బిషప్ ఎజ్జల బాలరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో కులాలకు అతీతంగా మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్న విషయాన్ని అందరికీ తెలియపరచారు. ముఖ్యంగా క్రైస్తవులకు భారతదేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పాస్టర్స్ గౌరవ వేతనం ఇవ్వడం ముఖ్యమంత్రి క్రైస్తవులకు చేస్తున్న మేళ్లను మనందరం గుర్తుంచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అత్యధికంగా అన్ని భాషల వారు అన్ని మతాలవారు జరుపుకునే పండుగ క్రిస్మస్ ఒకటేనని తెలియజేస్తూ, ఈ క్రిస్మస్ అంటేనే విశ్వంలో అందరూ జరుపుకునే పండుగని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నారు.

మాదిగల సామాజిక న్యాయ మహాసభ గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర - ఎటపాక : ఈ నెల 7న విజయవాడలో జరుగు మాదిగల సామాజిక న్యాయ మహాసభను విజయవంతం చేయుట గురించి ఎటపాక మండలంలో పలు మాదిగ గ్రామాల్లో ఇన్ఫామ్ ఇంటర్నేషనల్ బృందం పర్యటించి గోడ పత్రికలు విడదల చేశారు. ఈ సందర్భంగా ఇన్ఫార్మ్ ఇంటర్నే షనల్ నాయకులు అవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారుగా 300 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మాదిగలు నివసిస్తున్నట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయని, ఈ ప్రాంతంలోని మాదిగలను బ్రిటిష్ కాలంలో కొండ మాదిగలగా గుర్తించడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర అనంతరం ఈ ఏజెన్సీ ప్రాంత మాదిగలకు అన్ని రంగాలలో అన్యాయం జరిగిందని, రాజ్యాంగ పరమైన హక్కులు రిజర్వేషన్లు అమలు గాక విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సామాజికంగా అన్ని రంగాలలో ఈ ఏజెన్సీ మాదిగలు వెనుకబడి ఉన్నారని అన్నారు. ఈ ఏజెన్సీ మాదిగల సమస్యల పరిష్కారం కోసమే ఈనెల 7న జరుగు మాదిగల సామాజిక న్యాయమహాసభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అవులూరి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు తెలంగాణ మాదిగ దండోరా నాయకులు, ఏజెన్సీ షెడ్యూలు కులాల హక్కుల పోరాట సమితి అల్లూరు జిల్లా అధ్యక్షులు పిడియాల నాగ శ్రీనివాస్, ఇసంపల్లి ముత్యం పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో గల మహిళా సంఘ సమాఖ్య కార్యాలయ ఆవరణం నుండీ మండల మహిళా సంఘాల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించమని ఏపీఎం ఏదేవమంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల మహిళ సంఘ సమాఖ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల మండల మహిళా సంఘాలు సమాఖ్య కార్యాలయం నుండి బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలు అరికడుదాం - అరికడుదాం బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ ను ప్రకటిద్దాం-ప్రకటిద్దాం అని పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించమన్నారు. తల్లిదండ్రులు తమ ఆడ పిల్లలకు 18 ఏళ్ల నిండకుండా మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదని బాల్యవివాహాలు చేయడం నేరమని, మండల ప్రజలకు తెలియజేశారు బాల్య వివాహాలు మండలంలో జరుగుతున్న నేపథ్యంలో తమ దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. కాకుండా బాల్యవివాహాలు చేపడుతున్న సందర్భాల్లో సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు రక్తహీనత పాలవుతారని అన్నారు.పిల్లలు చదువుకోవాల్సిన బాల్యం వయస్సులో పెళ్లి చేయకూడదు అన్నారు. బాల్యవివాహాలు, గృహహింస చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి భవాని, ఆర్.జగదాంబ డ్వాక్రా మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన రెండు రోజుల ఉక్కునగరం చిల్డ్రన్స్ ఫెస్టివల్

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : మొదటిరోజు పలు విభాగాలకు సంబంధించి పోటీలు నిర్వహించగా రెండోరో జు కూడా కొన్ని లఘు నాటికలు, జానపద నృత్యం(గ్రూప్), పాటలు, విచిత్ర వేషధారణ (ఫ్యాన్సీడ్రెస్), కథ చెప్పడం, సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శన, సృజనాత్మక వస్తువుల తయారీ, మట్టితో బొమ్మలు, జానపద పాట (సమూహం), న్యూస్ రైటింగ్, కథ చెప్పడం తెలుగు, స్టోరీ టెల్లింగ్ తెలుగు, ఇంగ్లీష్, దేశభక్తి గీతం (సోలో), కథ చెప్పడం తెలుగు వంటి అంశాలతో మొత్తం అంశాల్లో రెండోరోజు పోటీలు నిర్వహించారు. టౌన్ షిప్ లో పండుగ వాతావరణం నెలకొంది. తరగతి గదుల్లో పాఠ్యపుస్తకాలతో సతమతమయ్యే విద్యార్థులు కళా వేదికపై తమ ప్రతిభకు పదును పెడుతూ అలరించారు. వివిధ అంశాల్లో సాంస్కృతిక ప్రదర్శనలతో ఔరా అనిపించారు. చిన్నారుల్లోని సృజనాత్మకతను, వారిలోని సాంస్కృతిక ప్రతిభను వెలికితీసే పిల్లల పండగ ఇది. ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ డి.ఎం.రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి పిల్లలల కోసం పని చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. 78 వ వార్డు కార్పొరేటర్ డా. బి. గంగారావు మాట్లాడుతూ పాల్గొన్న పిల్లలలకు, పాఠశాలల యాజమాన్యం కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. జానపద గీతాలు అలరించాయి. పల్లె వాతావరణం కళ్లకు కట్టినట్లు చక్కని హావభావాలతో చిన్నారులు నృత్యాలు చేసి అల రించారు. వారు చేసిన లఘు నాటికలు ఆలోచింపచేశాయి. చిట్టి చేతులతో చిన్నారులు మట్టితో చేసిన బొమ్మలు మెప్పించాయి. సైన్స్ ప్రాజెక్టుల ద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికితీసి అందరినీ ఔరా అనిపించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం నిర్వహించారు.

నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్ర పాయకరావుపేట మండలంలో జరుగుతున్న నేపథ్యంలో పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు. పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ పాదయాత్రలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా ఆయా గ్రామాల నాయకులు చర్యలు తీసుకో వాలన్నారు. పాదయాత్ర పాయకరావుపేట, అరట్లకోట, మంగవరం, సత్యవరం, గోపాలపట్నం మీదుగా నక్కపల్లి మండలం చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, యాళ్ల వరహాలబాబు, చించలపు ప్రదీప్, చిక్కాల శ్రీను, మల్లపురెడ్డి రమాకుమారి, పల్లా విలియంకేరి, బత్తిన అచ్చిరాజు, కశింకోట సత్తిబాబు, గుల్లా నాగరాజు, చిరుకూరి పేర్రాజు, వేములపూడి అప్పారావు, రాజాన ఆది, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర - చింతపల్లి : అభివృద్ధి, సంక్షేమాలు రెండు నేత్రాలుగా గడచిన నాలుగున్నరేళ్ళుగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన వైకాపా అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, (కన్వీనర్లు, గృహసారదులు) కృషి చేయాలని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. ఎర్రబొమ్మల పంచాయితీ సర్పంచ్ లోతా వండయ్య ఆధ్వర్యంలో రోలంగి గ్రామంలో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ గెమ్మెల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి, సంక్షేమాలను రెండు నేత్రాలుగా భావించి రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు గృహ సారథులు కన్వీనర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన ప్రతి సంక్షేమాన్ని గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిపక్షాలకు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు సుందరంగా తీర్చిదిద్దారనీ, సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి నూతన సచివాలయ భవనాలు నిర్మించి ప్రజలకు సుపరిపాలన అందించడం, 500కోట్లతో పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం, చింతపల్లి లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, రోడ్డు నిర్మాణం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. .కరోనా కష్టకాలం లోనూ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, శాసనసభ్యులు భాగ్యలక్ష్మి కూడా ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి ముఖ్యమంత్రి, శాసన సభ్యులు ఉండటం అదృష్టం అన్నారు. రాబోయే ఎన్నికల్లో సమిష్టి కృషితో శాసన సభ్యులుగా భాగ్యలక్ష్మి ని, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలో ప్రతి పంచాయతీలో పంచాయితీ పరిధిలోనీ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాంగి గుణ బాబు, వైస్ సర్పంచ్ సెగ్గె సోమరాజు, పార్టీ నాయకులు కొర్రా శీమన్ కుమార్, సచివాలయ కన్వీనర్ కొర్రా బాలరాజు,పాంగి రాజేష్,బాకూరు బాలరాజు,వెలుసూరి సింహాచలం, గృహ సారధులు, కన్వీనర్లు, గ్రామస్తులు, వాలంటరీలు పాల్గొన్నారు.

17న భీమిలిలో యువగళం ముగింపు సభకు బాబు, పవన్ రాక

టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పాలకులను ఎన్నుకున్నప్పుడే వారి విధానాలను చూడాలని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కోరారు. శనివారం విశాఖలో టీడీపీ కార్యాలయంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల పాలనతో సీఎం జగన్ మనస్తత్వం ప్రజలు చూస్తున్నారని, రాష్ట్ర ప్రజలు సైకిల్ రావాలి, సైకో పోవాలని అంటున్నారని, జగన్‌కు అత్యంత సన్నిహితుడు సత్తార్ వేంకటేశ్వర రెడ్డి అమెరికలో మానవ అక్రమ రవాణా చేస్తూ దొరికారన్నారు. జగన్ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ నేరస్తులను ప్రోత్సహిస్తున్నారని, జగన్ రాజకీయాలు నుంచి తప్పుకుంటే మంచిదన్నారు. లేదంటే ప్రజలే ఇంటికి పంపిస్తారని, ఆదివారం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి చంద్రబాబు విశాఖకు వస్తున్నారని, యువగళం పాదయాత్ర ఈనెల 6 తేదీకి అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు చేరుకుంటుందన్నారు. పాయకరావుపేట నుంచి ఈనెల 7వ తేదీన యువగళం పాదయాత్ర ప్రారంభం అవుతుందని, ఈ నెల 17వ తేదీన భీమిలి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ముగుస్తుందన్నారు. యువగళం ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నాం అని, బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు.

అమెజాన్ ఇండియా లో లెర్నింగ్ డిసేబిలిటీ సమస్యలు ఉన్న వ్యక్తులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విభిన్నమైన, సమిష్టి వర్క్‌ఫోర్స్‌ను రూపొందించేందుకు తన నిరంతర ప్రయత్నంలో అరోరాను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఇది అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులలో ప్రత్యేక ప్రతిభను పెంచేందుకు, వారికి అర్థవంతమైన, స్థిరమైన ఉపాధిని అందించేలా దీన్ని రూపొందించారు. ముంబయిలోని కంపెనీ డెలివరీ స్టేషన్‌లోని యువకుల బ్యాచ్‌లోని ప్రతిభను ఉపయోగించుకోవడంలో ఆటిస్టిక్ మరియు మేధో వైకల్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తిపరమైన శిక్షణనిచ్చే, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలోని లాభాపేక్షలేని సంస్థ సోల్‌లోని ఏఆర్‌సితో కలిసి అమెజాన్ ఇండియా పనిచేసిన విజయవంతమైన ప్రారంభిక కార్యక్రమాన్ని ఈ ప్రకటన అనుసరించింది.